# పిజిఆర్ఎస్‌కు కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ రాక

## ఎంపిడివో బొజ్జగాని



**ఎ కొండూరు, మే 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో చీఫ్‌గెస్ట్‌గా పాల్గొంటారని ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు ఆదివారం మీడియాకు తెలిపారు. మండలంలోని 21 గ్రామం పంచాయతీలోని ప్రజలు రైతులు తదితరులు తమ సమస్యలపై అర్జీలు సమర్పించుకోవచ్చని అర్జీల సత్వర పరిష్కారానికి కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చర్యలు తీసుకుంటారని ఎంపిడివో బి.శ్రీనివాసరావు తెలిపారు. మండల ప్రాంత ప్రజలు ఈ పిజిఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు కోరారు.

# 9న రైతులకు సిఎం చంద్రబాబు రాజముద్ర పుస్తకాలు పంపిణీ : కలెక్టర్

**ఎ కొండూరు, మే 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు ఈ నెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం నేపథ్యంలో కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ సభా ప్రాంగణాన్ని హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండి సిఎం చంద్రబాబు పర్యటన గ్రామ సభను జయప్రదం చేయాలని కలెక్టర్ కోరారు. ఆదివారం కలెక్టర్



ఈస్ట్ మాధవరం గ్రామంలో జరిగే గ్రామసభలో చీఫ్‌గెస్ట్‌గా పాల్గొని 702 మంది రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలు పంపిణీ చేసి రైతులకు రాచబాట కల్పిస్తున్నారని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. సిఎం పర్యటన 9న డాక్టర్ జి.లక్ష్మీశ వెంట జెసి ఎస్.ఇలక్కియ, తిరువూరు ఆర్డీవో ఎ.కుమార్, తిరువూరు సిఐ గిరిబాబు ఎ కొండూరు ఎస్సై జి.మహాలక్ష్ముడు వివిధ శాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని తుళ్లూరులో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం

## రోగులకు మరో దేవాలయం : ఎస్ఎం ఫైజాన్



**ఎ కొండూరు, మే 3, ప్రభాతవార్త :** నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో బసవతారకం ట్రాస్ట్ ఛైర్మన్, ఎమ్మెల్యే బాలకృష్ణ



కూటమి ప్రభుత్వం తుళ్లూరు సమీపంలో కేటాయించిన 21 ఎకరాల భూమిలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం గొప్ప మహాత్కార్యమని మన ఎపి స్టేట్ క్యాన్సర్ రోగుల పాలిట మరో దేవాలయాన్ని ఎమ్మెల్యే బాలకృష్ణ ట్రస్ట్ ద్వారా నిర్మించినట్లు అవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రటరీ ఎస్ఎం ఫైజాన్ ఆదివారం ఎ కొండూరు మండలంలో మీడియా సమావేశంలో తెలిపారు. హైదరాబాద్‌లోని ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా దేశ విదేశాల నుండి క్యాన్సర్ రోగులు వచ్చి చికిత్స పొందుతున్నారని పేద రోగులకైతే పూర్తిగా ఉచిత వైద్య సేవలు అందించడం ఎమ్మెల్యే బాలకృష్ణ పూర్వజన్మ సుకృతమని ఫైజాన్ పేర్కొన్నారు. చెన్నయ్ ముంబాయి హైదరాబాద్ పట్టణాలకే పరిమితమైన ఈ క్యాన్సర్ ఆసుపత్రిని బాలకృష్ణ ఎపి స్టేట్‌లో నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఎపి స్టేట్ ప్రజలు ముఖ్యంగా క్యాన్సర్ రోగులు చేసుకున్న గొప్ప పుణ్యమని ఈ విషయంలో 21 ఎకరాలు భూమి కేటాయించిన కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబుకు, డిసిఎం పవన్‌కళ్యాణ్‌కు రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌బాబుకు రాష్ట్ర ప్రజల తరపున ఫైజాన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మంత్రి లోకేష్ చేపట్టిన సంస్కరణలతో ఎస్ఎస్‌సిలో మెరుగైన ఫలితాలు

**అమరావతి, మే 3, ప్రభాతవార్త :** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన సమగ్రమైన, బహుళస్థాయి సంస్కరణలతో 2026 ఎస్ఎస్‌సి పరీక్ష ఫలితాల్లో గణనీయమైన మెరుగుదల కనిపించింది. కఠినమైన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక డిసెంబర్ 6, 2025 నుండి మార్చి 15, 2026 వరకు అమలు చేయబడిన ఈ ప్రణాళిక, 7,000కు పైగా ప్రభుత్వ పాఠశాలలను పరిధిలోకి తీసుకుని, 3.77 లక్షల మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చింది. ఎల్ఇఈపి మొబైల్ యాప్ ద్వారా సేకరించి, ఆరు ప్రత్యేక డాష్‌బోర్డుల ద్వారా ప్రతిరోజూ మంత్రి లోకేష్ నిరంతరం పర్యవేక్షించారు.

# గ్రామీణ మార్కెట్లపై దృష్టి.. సిఎస్‌సితో స్కోడా భాగస్వామ్యం

**విజయవాడ, మే 3, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా తమ విస్తరణను వేగవంతం చేసేందుకు సిఎస్‌సి గ్రామీణ ఈ స్టోర్ తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు స్కోడా ఆటో ఇండియా ప్రతినిథులు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా కైలాక్, కుషాక్, స్లావియా వాహనాలు నాన్‌మెట్రో సెమీఅర్బన్ ప్రాంతాల్లోని వినియోగదారులకు సులభంగా అందుబాటులోకి రానున్నాయి. ఈ భాగస్వామ్యం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో లాస్ట్‌మైల్ కనెక్టివిటీ మెరుగుపడటంతో పాటు, డిజిటల్ ద్వారా వాహనాల ఎంపిక, కొనుగోలు ప్రక్రియ సులభతరం కానుందని, సిఎస్ సి నెట్‌వర్క్ ద్వారా సమాచారం పొందడంతో పాటు, స్కోడా డీలర్‌షిప్‌ల ద్వారా డెలివరీ సేవలు అందించబడతాయన్నారు..

# మే 8 నుంచి అమెజాన్ గ్రేట్ సమ్మర్ సేల్

**విజయవాడ, మే 3, ప్రభాతవార్త :** అమెజాన్ ఇండియా ప్రకటించిన గ్రేట్ సమ్మర్ సేల్ 2026 మే 8 అర్ధరాత్రి నుంచి ప్రారంభిస్తున్నట్లు అమెజాన్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. ఈసేల్లో ప్రైమ్ సభ్యులకు అదనంగా 3శాతం తగ్గింపు, రూ.250 వరకు క్యాష్‌బ్యాక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కార్డులపై 10శాతం వరకు తక్షణ డిస్కౌంట్, నోకాస్ట్ ఈఎంఐ ఆఫర్లు, సామ్‌సంగ్, యాపిల్, వన్‌ప్లస్ బ్రాండ్లపై 70శాతం, మొబైల్స్‌పై 40 శాతం, గృహోపకరణాలపై 65 శాతం వరకు తగ్గింపులుంటాయన్నారు.

# కారంపూడి బంగారం చోరీ కేసులో 6గురు అరెస్టు

## -రూ. 60 లక్షలు విలువైన బంగారం స్వాధీనం -పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు

**గురజాల, మే 3, ప్రభాతవార్త :** ఇటీవల కారంపూడిలో బంగారం దోపిడి చేసి పరారీలో ఉన్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణారావు తెలిపారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చోరీ కేసు వివరాలను వెల్లడించారు. నిందితులు సులువుగా డబ్బు సంపాదించుకోవాలని దోపిడికి పాల్పడ్డారన్నారు. బంగారం షాపుల్లో ఆర్డర్‌పై వస్తువులు తయారు చేసి డెలివరీ ఇవ్వడానికి వచ్చిన వ్యక్తిపై దాడి చేసి ఈ నేరానికి పాల్పడ్డారన్నారు. నిందితులను కారంపూడి మండలం పేటసన్నిగండ్ల గ్రామంలో గల ఎన్ఎస్‌పీ కాలువ గట్టు వద్ద ప్రత్యేక బృందాలు కారంపూడి ఎస్ఐ వాసు ఆధ్వర్యాన అరెస్ట్ చేశారన్నారు. అరెస్టయిన వారిలో నాదెండ్ల మండలం సాతులూరుకు చెందిన బండారు అజిత్, గుంటూరులోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన కాండ్రగుంట శశికుమార్, ఇదే ప్రాంతానికి చెందిన కాండ్రగుంట సాయికృష్ణ, అన్నం నిఖిల్ మహేష్, గుజ్జులగుంటకు గూగుల్ వపన్, నరసరావుపేట మండలం పామిడికి చెందిన గోసుల సాంబయ్య ఉన్నారన్నారు. వీరి వద్ద నుంచి బంగారపు రింగులు, బుట్టలు, కమ్మలు, పాపిడి చైన్లు, మాటీలు తదితర 566.60 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ రూ. 60 లక్షల వరకు ఉంటుందన్నారు. అలాగే నిందితులు ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. చోరీ కేసును చేధించిన డీఎస్పీ మహేశ్వరరావు, కారంపూడి సీఐ శరత్‌బాబు, ఎస్ఐ వాసు, నరసరావుపేట పట్టణ ఎస్ఐ కృష్ణవంశీ, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ ఎండి షఫి, సిబ్బందిని ఎస్పీ కృష్ణారావు అభినందించారు.

# విజయవాడ వార్త



# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**విజయవాడ కార్పొరేషన్,మే 3,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహించనున్నటుల మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థకు సంబంధించిన సమస్యలనీన ప్రజలు తమ దగ్గర లోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ,ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఫరిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయంతో పాటు




ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# ఎగ్జిబిషన్‌లోని ప్రతి స్టాల్లో ఖచ్చితంగా అగ్ని ప్రమాద నివారణ చర్యలు పాటించాలి : ఫైర్ ఆఫీసర్ నరేష్

**విజయవాడ కార్పొరేషన్,మే 3,ప్రభాతవార్త :** ఎగ్జిబిషన్‌లోని ప్రతి స్టాల్లో ఖచ్చితంగా అగ్ని ప్రమాద నివారణ చర్యలు పాటించాలని మున్సిపల్ కార్పొరేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఆయన సితార లోపల వంట వండేందుకు ఎటువంటి వంట పరికరాలు కానీ మంట పరికరాలు కానీ ఉండరాదని, అన్ని ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు పాటించే ప్రాంతంలో మాత్రమే ఒక కామన్ కిచెన్ ఏర్పాటు చేసుకొని వంట వండే



సెంటర్,పున్నమి ఘాట్,భవానీపురం ప్రాంతాలలో ఉన్న ఎగ్జిబిషన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ లోని ప్రతి స్టాల్లో అత్యవసర నంబర్లను సూచించాలని, ఎగ్జిబిషన్ ప్రాంగణంలో అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్ళే దారిని సూచించే సూచనలను ఏర్పాటు చేయడమే కాకుండా ఎల్లప్పుడూ బయటకు వెళ్ళే మార్గంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా చూసుకోవాలన్నారు.ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు అధికారులు సూచించారు. సురక్షితంగా లేని,లూస్‌గా ఉన్న ప్రమాదకరమైన విద్యుత్ వైర్లను వెంటనే తొలగించాలని,ఎగ్జిబిషన్‌లో ఉన్న వివిధ స్టాల్స్‌లో ఉండే వారికి తరచూ అగ్నిమాపక చర్యలు పై మాక్ డ్రిల్ నిర్వహిస్తూ ఎటువంటి ప్రమాదం సంభవించకుండా చర్యలు తీసుకోవాలని ఎగ్జిబిషన్ నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో కొత్తపేట పోలీస్‌స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో కాలిపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య

**వత్సవాయి, మే 3, ప్రభాతవార్త :** వత్సవాయి మండలం దబ్బాకుపల్లి గ్రామానికి చెందిన రైతులు తూముల అప్పారావు మరియు వారి సోదరులకు చెందిన 32 ఎకరాల మొక్కజొన్న పంట పొలం, అలాగే గ్రామంలోని మరో 14 మంది



రైతులకు చెందిన 19 ఎకరాల సుబాబులు పంట పొలాలు ప్రమాదవశాత్తు సంభవించిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనపై స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వెంటనే గ్రామానికి చేరుకుని, స్థానిక నాయకులతో కలిసి అగ్నిప్రమాదానికి గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు పంటలు అగ్నికి ఆహుతి కావడం బాధాకరమని అన్నారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం మరియు పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జరిగిన నష్టంపై సంబంధిత అధికారులతో మాట్లాడి బాధిత రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి రైతుకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, దబ్బాకుపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పెంటేల శ్రీనివాసరావు, వెచ్చ శ్యాము, కె.ఎల్ రావు, గ్రామ టిడిపి అధ్యక్షులు మన్నేపల్లి నరసింహారావు, చిట్టూరి రమేష్, మేడేపల్లి ఫ్రాన్సిస్, కట్ట నవీన్, మునగాల వంశి, భోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని భూపోరాట యోధురాలు వెంకట్రావమ్మ ప్రతి ఒక్కరికి స్పూర్తి

**ఎ కొండూరు, మే 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు రైతుసంఘం



సీనియర్ నాయకుడు కామ్రేడ్ దాడి ఆదినారాయణ సతీమణి స్వర్గీ దాడి వెంకట్రావమ్మ 5వ వర్ధంతిని ఎ కొండూరు మండలం గొల్లమండల గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్‌టిఆర్ జిల్లా కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మేకల డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ గొల్లమండల గ్రామంలో అటవీ బంజారు భూముల ఆక్రమణల భూపోరాటంలో భర్తకు చేదోడు వాదోడుగా ఉండి కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు కామ్రేడ్ పసుపులేటి వెంకటయ్య, కామ్రేడ్ సిహెచ్ కోటేశ్వరరావు తదితర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన భూపోరాటాల్లో స్వర్గీయ వెంక ట్రావమ్మ ప్రత్యక్షంగా పాల్గొని పోరాటాల్లో పాల్గొన్న నాయకులను కన్నబిడ్డల్లా ఆదరించి అన్నం పెట్టి సౌకర్యాలు కలి ్పంచిన గొప్ప యోధురాలని కామ్రేడ్ డేవిడ్ పేర్కొన్నారు. భూపోరాటాల్లో 700 ఎకరాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను క్రమశిక్షణతో పెంచి పెద్దచేసి అంకితభావంతో పార్టీవైపు ఆకర్షితులయ్యే విధంగా తీర్చిదిద్దిన ఘనత వెంకట్రావమ్మదేనని తెలిపారు. ఆమె ఆశయ సాధనకోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని, ఆమె పోరాటపటిమ స్పూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని కామ్రేడ్ డేవిడ్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వెంకట్రావమ్మ చిత్రపటానికి దీవెల రేవంత్, ఆళ్ల వెంకట కిరణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్‌కె నాగుల్ మీరా విసన్నపేట మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు దాడి పుల్లారావు, కె.నరసింహారావు, టి.సంగీతరావు, జి.అంజిరెడ్డి, దాడి నరసింహారావు (చంటి) దాడి బాబురావు, దాడి సులోచన, దీవెల శ్రీలత, ఎ.మన్విత, కోలా లక్ష్మీకాంతం, జి.రామయ్య, వెంకట్రావమ్మ కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించారు.

# తాడేపల్లిలో పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్ దాడులు

## 11 మంది అరెస్ట్, రూ.35,560 నగదు, 11 సెల్ ఫోన్స్ స్వాధీనం

**మంగళగిరి, మే 3, ప్రభాతవార్త :** తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని ఓ అపార్ట్మెంట్ లో గుంటూరు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడులు చేసి 11 మంది పేకాటరాయుళ్లను, 11 సెల్ ఫోన్స్ ను, రూ.35,560 నగదును స్వాధీనం



చేసుకున్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని వి.ఆర్ రెసిడెన్సి, బ్లాక్, ప్లాట్ నెం.212 నందు ప్లేయింగ్ కార్డ్స్‌తో పేకాట శిబిరం



నడుస్తుందని టాస్క్ ఫోర్స్ కి రాబడిన సమాచారం మేరకు ఎస్ బి డి.ఎస్.పి, టాస్క్ ఫోర్స్ సీఐ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ తాడేపల్లి ఎస్సై, సిబ్బందితో కలిసి తాడేపల్లి విఆర్ రెసిడెన్సి,పేకాట ప్రదేశం రైడ్ చేయగా11 గురు వ్యక్తులు11 సెల్ ఫోన్లుర్చ్.35,560/ రూపాయలు నగదు 7 రంగులో ఉన్న కాయిన్స్ (124) రూ.4,290/..మొత్తం రూ.39,850/తో సహానిర్వాహకుడువింతా సాంబి రెడ్డి నీ అవుదుపులో తీసుకున్నారు.త ుదుపరి విచారణ కొరకు తాడేపల్లి పోలీస్ స్టేషన్ వారికి కేసుకు సంబంధించిన వివరాలను అప్పగించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# భక్తిశ్రద్ధలతో స్వామి వారి తెప్పోత్సవం

**పొన్నూరు, మే 3,ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారి పుష్కరిణిలో ఉభయదేవేరిలతో కూడి స్వామివారికి తెప్పోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యాజీకస్వామి ఎన్ఎస్‌కెఆర్ భట్టాచార్యులు (రాంబాబు) తెప్పోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. వైష్ణవ క్షేత్రాలలో జరుపుకునే అత్యంత పవిత్రమైన, రమణీయమైన ఉత్సవం తెప్పోత్సవం. తెప్ప అంటే పడవ, నావ అని అర్థం.



ఉత్సవం అంటే వేడుక. అలంకరించిన తెప్పపై దేవతా మూర్తులను కోనేరులో విహారింపజేయడాన్ని తెప్పోత్సవం అంటారు. వేసవి కాలంలో శ్రీ స్వామివారికి వేడి నుండి ఉపశమనం కలిగించడానికి, భక్తులకు కనువిందు చేయడానికి, ఆయా దేవాలయాలలోని పుష్కరిణి(కోనేరు)లో స్వామివారిని తెప్పపై ఊరేగిస్తారు. ఆగమ శాస్త్రం ప్రకారం దేవతామూర్తులకు చేసే ప్రధాన రాజోపచారాలలో ఈ తెప్పోత్సవం ఒకటి. ఇది సాధారణంగా ఐదు రోజుల పాటు జరుగుతుంది. తెప్పోత్సవం ఆధ్యాత్మికంగా గొప్ప అర్థాన్ని కలిగి ఉంటుంది. భవసాగరం(జీవితం అనే సముద్రం) దాటించడానికి స్వామివారు పడవలో ప్రయాణిస్తున్నారని, భక్తుల కష్టాలను తీర్చి, రక్షిస్తారని దీని భావం. ఆగమ శాస్త్రం ప్రకారం దేవతా మూర్తులకు చేసే ప్రధాన రాజోపచారాలలో తెప్పోత్సవం ఒకటి. ఇది ఆలయ పూజారులు, పండితుల పర్యవేక్షణలో అత్యంత ఖచ్చితమైన ఆచారాలతో జరుగుతుంది.

# రూ.4 కోట్లతో పూడివాడలో అభివృద్ధి పనులకు శ్రీకారం

## రైతులకు నాణ్యత కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**మంత్రి అనగాని సత్య ప్రసాద్**

**నగరం, మే 3, ప్రభాతవార్త:** రెవిన్యూ సమస్యలను సరళీకృతం చేస్తూ భావితరాలకు భూ సమస్యలతో ఇబ్బంది లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. ఆదివారం నగరం మండలంలోని పూడివాడ గ్రామంలో రీ సర్వే పూర్తి చేసిన



రాజ్యముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమికి సంబంధించిన సేవలన్నీ సరళీకృతం అయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే చేపట్టి క్షేత్ర స్థాయిలో భూవివాదాలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భూ సమస్యలతో ఇబ్బంది పడకుండా ఉండడానికి పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారన్నారు. విద్యారంగాన్ని సరిచేస్తూ లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించే దిశగా ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సదస్సులతో ప్రజల నుంచి వచ్చిన రెండువేల రకాల సమస్యలతో వచ్చిన అర్జీలను అధ్యయనం చేసి పరిష్కారానికి శ్రీకారం చుట్టామన్నారు. రీ సర్వేను సమర్థవంతంగా నిర్వహిస్తూ భూమి లతో అవకతవకలు పూర్తిగా నిషేధించడం జరుగుతుందన్నారు. 22 ఏ లో నుంచి పట్టా భూములను తొలగించి రైతులకు పూర్తిగా హక్కు పత్రాలు ఇస్తామని తెలిపారు. ప్రభుత్వం అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆన్లైన్లో రెవిన్యూ దస్త్రాలను అందిస్తుందన్నారు. రీ సర్వే ప్రక్రియ ఈ సంవత్సరం నవంబర్ కల్లా జిల్లా



వ్యాప్తంగా పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో 2004 గ్రామాల్లో రీ సర్వే చేయడం జరుగుతుందని ఇప్పటికే 60 గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయిందని, 29 గ్రామాల్లో జరుగుతుందన్నారు మొదటి రెండు విడతల్లో 89 గ్రామాల్లో రీ సర్వే సాగుతుందని, మూడో విడతలో 26 గ్రామాలు ,నాలుగో విడతలో 30 గ్రామాలు, ఐదో విడుదల మే నెలలో నుంచి 30 గ్రామాలు, ఆరో విడతలో 28 గ్రామాలు రీ సర్వే జరుగుతాయని తెలిపారు. పూడివాడ గ్రామంలో 20 24 ఎకరాల 11 66 ఖాతాలు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ చేయవలసి ఉండగా 862 మందికి పంపిణీ చేయడం జరుగుతుందని, 295 వివిధ రకాల సమస్యల వల్ల ఉండడంతో పరిష్కారం చేసి తర్వాత పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, కె. రాంబాబు, పి. శ్రీనివాసరావు, ఆర్డీవో శ్రీదేవి, ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు, జిల్లా డివిజనల్, మండల స్థాయి అధికారులు ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

MN 8 PAGE-BPTfff:MN 8 PAGE-BPTfff 01/01/2001 09:09 Page 1



# బాపట్ల జిల్లా వార్త



## హోటల్ కార్మికుడు అనుమానాస్పద మృతి

**తెనాలి మే3(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలోని 3 టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఓ లాడ్జిలో భక్తవత్సలం(42) అనే హోటల్ కార్మికుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. గత కొంతకాలంగా లాడ్జిలో నివాసం ఉంటూ కేటరింగ్ పనులకు వెళ్లేవాడని, ఆదివారం తెల్లవారుజామున మద్యం మత్తులో,లాడ్జి మెట్ల పై నుండి జారిపడి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నామని తోటి కార్మికులు తెలిపారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి, అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి,దర్యాప్తులో భాగంగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.మృతుని సంబంధీకులు ఎవరైనా ఉంటే త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.



## ప్రకృతిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత : బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

**బాపట్ల, మే3. ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకృతిని కాపాడుకోవడం ద్వారానే భావి తరాలకు మెరుగైన భవిష్యత్తును అందించగలమని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు.పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వ్యక్తి తన సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు.శనివారం బాపట్లలోని ఎంపీ నివాసంలో ఖినేచర్ వెల్ఫేర్ కౌన్సిల్‌ఖి జిల్లా కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణపై తనకు ప్రత్యేకమైన ఆసక్తి ఉందని, జిల్లాలో ప్రకృతి సంరక్షణకు చేపట్టే అన్ని రకాల సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.భావి భారత ప్రయోజనాల దృష్ట్యా జాతీయ చైర్మన్ శ్రీ రాహుల్ ద్వివేది, రాష్ట్ర చైర్మన్ అంబటి నవకుమార్ ఎంతో ముందుచూపుతో ఈ సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీ కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా.. ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేస్తూ కాలుష్య నివారణ దిశగా సంస్థ కృషి చేయడం హర్షణీయమని పేర్కొన్నారు.బాపట్ల జిల్లా చైర్మన్‌గా ఎంపికైన భావపురి ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపల్ ఆవుల వెంకటేశ్వర్లు నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా పర్యావరణ చైతన్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ జిల్లా సభ్యులు గురజాల శ్రీనివాసరావు, గొల్ల ఏకాక్షరి, కోట వెంకటేశ్వర రెడ్డి, పాలేరు వీరాస్వామి, కుర్రా భగవాన్, పొందుగుల ప్రసాద్ రావు, అల్లాడి రవి కుమార్, ఉప్పె నరసింహారావు, తడికమళ్ళ నాగేంద్ర ప్రసాద్, చిలకా సురేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ దేవతల దర్శనం పూర్వజన్మ సుకృతం

### రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్

**చెరుకుపల్లి, మే 3, ప్రభాతవార్త:** గ్రామాల్లో గ్రామదేవతల ఉత్సవాలు ఎంతో ఘనమైనవని అటువంటి ఉత్సవాల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని గ్రామంల్లో అభివృద్ధి కార్యక్ర మాలపై గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేసి గ్రామస్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. అనంతరం రాజవోలు గ్రామంలోని శ్రీ అంకమ్మ



కనగాల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగానమ్మ తల్లి తిరుణాల మహోత్సవంలో మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు మంత్రి అనడానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మంత్రి అనగాని సత్య ప్రసాద్ తిరణాలని వీక్షించి తల్లి కొలుపుల మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో పూషదుపు కుమారస్వామి, ఉయ్యూరు వెంకట శివ, కనగాల రాము, పరిశా వెంకటేశ్వరరావు, పులికొండలు, కాటూరి సీతయ్య, ఆయా గ్రామాల పెద్దలు ,గ్రామస్తులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్

**తెనాలి మే3(ప్రభాతవార్త):** తెనాలిలో రోడ్డు ప్రమాదానికి గురైన యువతికి తక్షణ సాయం అందించి రూరల్ సీఐ నాయబ్ రసూల్ మానవత్వం చాటుకున్నారు. అనంతపురం(జిల్లా)రాయదుర్గంకి చెందిన బి.మహాలక్ష్మి, తెనాలి పట్టణం జేయంజే కాలేజీ సమీపంలోని లేడీస్ హాస్టల్లో ఉంటూ చదువుకుంటుంది. ఆదివారం రాత్రి సుల్తానాబాదులో రోడ్డు దాటుతుండగా ఆటో ఢీ కొట్టడంతో గాయాలయ్యాయి.అదే సందర్భంలో అటుగా వెళుతున్న తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్ తక్షణమే స్పందించి యువతిని తన వాహనంలో ఆస్పత్రికి తీసుకువెళ్లి, దగ్గరుండి వైద్యం చేయించారు.ఈ సందర్భంగా, సీఐ నాయబ్ రసూల్, బాధ్యత గల అధికారిగా, మానవత్వం చాటుకున్న తీరుని ప్రజలు ప్రశంసిస్తున్నారు.



## ప్రయాణికులకు ప్రత్యేక చలివేంద్రాలు ఏర్పాటు:

**తెనాలి మున్సిపాలిటీ మే3(ప్రభాతవార్త):** అధికఎండల నుండి ప్రయాణికులకు ఉపశమనం కల్పించే దిశగా,తెనాలి ఆర్టీసీ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక వేసవిశిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెనాలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. తెనాలి గుంటూరు మార్గంలో సుల్తానాబాద్, అంగలకుదురు బస్సు పాయింట్లు వద్ద ప్రత్యేక టెంట్లు వేసి ప్రయాణికుల కోసం,మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రయాణికులు ఎండలలో మంచినీటి కోసం ఇబ్బంది పడకుండా ఈ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రాజశేఖర్ సూచించారు.



## ప్రమాదకరంగా మెట్ట గౌడ పాలెం ఆర్అండ్‌బి రహదారి

**చెరుకుపల్లి, మే 2 ,ప్రభాతవార్త:** మండలంలోని బలుసులపాలెం నుండి మెట్ట గౌడ పాలెం వెళ్లే ఆర్ అండ్ బి రహదారి ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులాకోతకు గురై వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పలుచోట్ల ప్రధాన రహదారి సైతం కోతకు గురి కావడంతో ఎదురెదురు వాహనాలు సైతం తప్పుకోలేని పరిస్థితి నెలకొంది. రోడ్డుకు ఇరువైపులా పంటచేలు ఉండటంతో పలుచోట్ల రైతులు సైతం రోడ్డు మార్జిన్ లో ఉన్న మట్టిని నాగలితో తవ్వుతుండడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీనికి తోడు రోడ్డు ఐదు నుంచి ఆరు అడుగులు ఎత్తుగా ఉండడంతో వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ఏమాత్రం ఆదమరిచినా తమ వాహనాలు ప్రమాదాల బారిన పడతాయని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. బలుసుల పాలెం ,మెట్ట గౌడ పాలెం, గంజిరబోయినవారిపాలెం గ్రామాలకు ప్రధాన రహదారిగా ఉన్న ఈ ఆర్ అండ్ బి రహదారిని విస్తరించి రోడ్డు అభివృద్ధి చేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## చిత్రలేఖనం పోటీల విజేతలకు

# బహుమతులు పంపిణీ

**తెనాలి మే3(ప్రభాతవార్త):** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, డీజిల్, పెట్రోల్ కొలత వస్తే ప్రత్యామ్నాయమం ఏమిటి అనేదానిమీద డ్రాయింగ్ కాంపిటేషన్ పెట్టి విజేతలైన విద్యార్థులకు ప్రైజులు డిస్ట్రిబ్యూట్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి సరోజ్ బాబు ప్రసాద్, సెక్రెటరీ ఎలెక్ట్ కొల్లి రాజేంద్రప్రసాద్, డిస్టిక్ క్యాబినెట్ కన్నెగంటి మురళీకృష్ణ, ధూళిపాళ్ల రవీంద్రనాథ్, చేతన్ రాజ్ కోటారి, నరేష్ కుమార్ జైన్, దర్శి జీవనలత, కోగంటి జగదీశ్వరమ్మ, బత్తుల వెంకటేశ్వరరావు, ఆలపాటి కిరణ్ చౌదరి, పాల్గొని డ్రాయింగ్ లో ప్రైజులు వచ్చిన నాగ సాయి, రామకృష్ణ, రమ్యలకు, ప్రైజులు జరిగింది.అలాగే మే నెల 8వ తారీకు బస్టాండ్ వద్ద గల ఈ కన్వెన్షన్ లో వరల్డ్ పీస్, యాంటీ డ్రగ్స్, ఉదయం 8 గంటలనుండి డ్రాయింగ్ కాంపిటీషన్స్ జరుగుతున్నవి కావున డ్రాయింగ్ లో అనుభవం ఉన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవలసిందిగా కోరడమైనది. కాంపిటేషన్లో సెలెక్ట్ అయినా వారికి 9వ తారీకు ప్రైజులు ఇవ్వటం జరుగుతుంది. అట్లానే ఇంట్రాక్ట్ క్లబ్లో సర్వీస్ అందించిన వారికి ఒకేషనల్ అవార్డ్స్ ఇవ్వడం జరుగుతుంది.



## మే 12న శ్రీలక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు

**తెనాలి మే3(ప్రభాతవార్త):** తెనాలి పట్టణం నాజర్ పేట లో వేంచేసిన శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానము నందు మే నెల అనగా వైశాఖ మాసం(స్వామివారి బ్రహ్మోత్సవములు భాగముగా) స్వామివారికి అత్యంత ప్రియకరమైనటువంటి మాసం.ఈ వైశాఖ మాసములో 12వ తేదీ మంగళవారం శ్రీ హనుమజ్జయంతి తదుపరి 15వ తేదీ శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక కళ్యాణము నిర్వహించబడునని, అనంతరము అన్నదాన కార్యక్రమము నిర్వహించబడుతుంది కావున యావన్మంది భక్తులు పై కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా, అలాగే కళ్యాణం చేయించుకోవడానికి 108 మందికి మాత్రమే అవకాశం కలదు కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,పై కార్యక్రమములో పాల్గొను భక్తులు ముందుగా మీ యొక్క గోత్ర నామములను దేవస్థానము నందు నమోదు చేయించుకోవలసినదిగా, దేవస్థాన చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు.



## హెల్మెట్ ధరించు..క్షేమంగా గమ్యం చేరు : ఎస్ఐ ఎన్‌సి ప్రసాద్

**కొల్లిపర,మే 3, ప్రభాతవార్త:** త్రిబుల్‌రౌడింగ్. .డ్రైవింగ్ లెసెన్స్ లేకుండా వాహనాలు నడిపినా..మైనర్లు వాహనాలు నడిపినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కొల్లిపర ఎస్ఐ ఎన్‌సి ప్రసాద్ హెచ్చరించారు.ఆదివారం మండలంలోని మున్నంగి,కొల్లిపర, దావులూరు, తూములూరు గ్రామాల్లో ఎస్ఐ తన సిబ్బందితో కలసి వాహనాలను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని..హెల్మెట్ ధరించకపోవటం వలన రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు తలకు బలమైన గాయం తగలటం వలన చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు.వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ఉంటే తలకు ఒక రక్షణ కవచంలా ఉపయోగ పడుతుందని ఆయన తెలియజేశారు. వాహనదారులు హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరాలని..రోడ్డు ప్రమాదాల వలన మరణించే వారిలో ఎక్కువగా తలకు గాయాలై మరణించటం జరుగుతుందని ఆయన అన్నారు.దానిని నివారించాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని వారు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.



## పబ్లిక్ అవసరాల దృష్ట్యా జనసేన పార్టీ దిమ్మె తొలగింపు

**వట్టిచెరుకూరు, మే 3, ప్రభాతవార్త :** పబ్లిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముట్లూరు గ్రామ జనసైనికులు స్పందించడం అభినందనీయమని కూటమి నేతలు పేర్కొన్నారు. మండలంలోని మేజర్ పంచాయితీ గ్రామం ముట్లూరులో సిమెంట్ రోడ్డు నిర్మాణంలో భాగంగా రోడ్డు ప్రక్కనే ఉన్న జనసేన పార్టీ జెండా దిమ్మె అడ్డుగా ఉందని భావించి ఆ పార్టీ నేతలందరూ కలిసిమెలిసి జెండా దిమ్మెను తొలగించడం జరిగిందని ఆ పార్టీ నేతలు తెలియజేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలను పుణికి పుచ్చుకున్న ముట్లూరు జనసైనికులు అభివందనీయులని అన్నారు. ముట్లూరు గ్రామ సినియర్ జనసేన పార్టీ నాయకుడు పత్తి పాపారావు సూచనల మేరకు ఆదివారం జనసేన జెండా దిమ్మెను తొలగించి రోడ్డు నిర్మాణం కొరకు ఏలాంటి ఆటంకం లేకుండా చేయటం జరిగిందని చెప్పారు. రోడ్డు నిర్మాణం పూర్తి అయిన తర్వాత ప్రజలకు ఇబ్బంది లేకుండా మరల తిరిగి జనసేన పార్టీ నూతన జెండా దిమ్మెను నిర్మించడం జరుగుతుందని ఆ పార్టీ నేతలు తెలియజేశారు. ఇందుకు సహకరించిన గ్రామ జనసైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలకు ముట్లూరు జనసైనికులు ముందుంటారని పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం వంటే ఆయన సూచించిన పార్టీ సిద్ధాంతాలను, ప్రజల బాధ్యతలను నెరవేర్చడమే అన్నారు. జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకై ప్రజాక్షేత్రంలో జనసేన పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. అందులో భాగంగా గ్రామస్థాయిలో అవసరమైన సేవలు మరియు చైతన్యం తీసుకొస్తున్నట్లు చెప్పారు. గ్రామ పంచాయతీల బలోపేతం, మరియు పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యంగా సోలార్ తయారీ కేంద్రాలను ప్రోత్సహించడానికి పవన్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతున్నారని వివరించారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడం, పారిశ్రామిక అభివృద్ధి మరియు ఉద్యోగ కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తమ పార్టీ ఎమ్మెల్యేలకు, నాయకులకు ఉపముఖ్యమంత్రి దిశనిర్దేశం చేశారని తెలియజేశారు. హిందూ ధర్మ పరిరక్షణకు, సామాజిక న్యాయానికి కట్టుబడి, సమాజంలో ఉన్నత విలువలను పెంపొందించడం ఆయన ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన శ్రీ పోలేరమ్మ,అద్దంకమ్మ అమ్మవార్ల

# తిరునాళ్ల మహోత్సవం

**వట్టిచెరుకూరు, మే 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వింజనంపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ, అద్దంకమ్మ అమ్మవార్ల తిరునాళ్ల మహోత్సవాన్ని దేవస్థాన కమిటీ ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభించింది. ఆదివారం సాయంత్రం గ్రామంలో మంగళ వాయిద్య కళాకారులతో పావనం ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికులు, చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ నాలుగో తేదీ ఉదయం దాతల ఇంటి దగ్గర నుండి అమ్మవారి గుడి వద్దకు మేకపోతుల ఊరేగింపు కార్యక్రమం, అలాగే సాయంత్రం ఐదు గంటల నుండి గ్రామంలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో అమ్మవారికి కుంకుమ బండ్లు ఊరేగింపు, రాత్రి గం.8లకు కొండబాలువారిపాలెం గ్రామానికి చెందిన బాలమురుగన్ కోలాట భజన మండలి ఆధ్వర్యంలో కోలాటం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహి స్తారని చెప్పారు. ఐదవ తేదీ ఉదయం అమ్మవారుల దేవస్థాన ప్రాంగణంలో భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ, సాయంత్రం ఐదు గంటలకు గ్రామంలో మాతంగి కన్య నృత్య ప్రదర్శన మంగళ వాయిద్యాలు కనకతప్పట్లు అమ్మవారి వేషధారణ నృత్యాలు మరియు ఎన్టీఆర్ డిజె సౌండ్ తో అంగరంగ వైభవంగా సినిమాను ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ఆరవ తేదీ ఉదయం పొంగళ్ళు, రాత్రి గం.8లకు శ్రీ శ్రీనివాస కళానాట్యమండలి వారిచే రావెల వసంత రెడ్డి సమర్పణలో శ్రీ లక్ష్మీ ్మ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి జీవిత చరిత్ర ఉచిత పౌరాణిక పద్యనాటక ప్రదర్శన ఉంటుందన్నారు. కావున భక్తులు తప్పక ఈ కార్యక్రమాలకు విచ్చేసి అమ్మవారలను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.




## గ్రంథాలయాల ప్రాధాన్యతను మరువకూడదు

**పెదనందిపాడు,మే 3, (ప్రభాతవార్త) :** గ్రంథాలయ పుస్తక పఠనంతో మేథో సంపత్తి పెరుగు తుందని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా,గ్రంథాలయాల ప్రాధాన్యతను మరువకూడదని పేర్కొన్నారు .విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. పెదనందిపాడు శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఉద్దేశించి ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తదితర మేధావులు పుస్తకం పఠనం ద్వారా ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఈరోజు విద్యార్థులకు నీతి కథల పోటీలను నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ నిర్వహకులు డి శివ నాగేశ్వరరావు అన్నారు. విద్యార్థులందరూ వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు నీతి కథలు, నీతి పద్యాలు, అభినయ గేయాలు, తదితర అంశాలపై తర్ఫీదు పొందారు. నీతి కథల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, ఆనందరావు, ఎస్ వెంకటేశ్వర్లు, మంజుల, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత

**గుంటూరు కల్చరల్,మే 3,ప్రభాతవార్త :** రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవించినప్పుడే భారత ప్రజాస్వామ్యం తన పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని,పత్రికాస్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో రాడికల్ హ్యూమనిస్ట్ నాయకుడు కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మీడియా అద్దం వంటిదని,సమాజంలో జరుగు తున్న వాస్తవాలను,అన్యాయాలను,ప్రజా సమస్యలు,ప్రజా వ్యతిరేక ప్రభుత్వ నిర్ణయాలను నిష్పక్షపాతంగా చేస్తుందన్నారు.విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ భారతదేశంలో కూడా మీడియా క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు.తాజాగా విడుదలైన ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచి 2026లో భారత్ 157వ స్థానానికి పడిపోయిందన్నారు.కార్యక్రమంలో విశ్లేషకులు వి.వి.రావ్,వాణిజ్యవేత్త బసవ గుప్తా,తదితరులు ప్రసంగించారు.




## వైభవంగా పద కవితా పితామహుడు శ్రీతాళ్ళపాక అన్నమయ్య 618వ జయంతి

**గుంటూరు కల్చరల్,మే 3,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో పద కవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమయ్య 618వ జయంతి మహోత్సవం వీనుల విందుగా 200మంది కళాకారులతో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.కార్యక్రమాలను ఎం.బి.కె.ప్రభుత్వ సంగీత మరియు నృత్య పాఠశాల విద్యార్థులచే నాదస్వరంతో శుభారంభం జరిగింది.పూజా కార్యక్రమం అనంతరం 200మంది స్థానిక కళాకారులచే సప్తగిరి సంకీర్తనల మహాగోష్టి గానం విశేషంగా నిర్వహించారు.లలిత సంగీత విశారద,ఫౌండర్ లిటిల్ మ్యూజీసీఎన్స్ అకాడమి,డాక్టర్ రామాచారి కొమందూరి కి ప్రత్యేక,విశిష్ట అతిథులు విజ్ఞాన్ విశ్వవిద్యాలయం గుంటూరు డాక్టర్ లావు రత్తయ్య,తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి,తాడిశెట్టి మురళీమోహన్,తెలుగు దేశం పార్టీ జోన్-5 ఇన్‌చార్జ్,కోవెలమూడి రవీంద్ర,డాక్టర్ టి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ పాలకమండలి అధ్యక్షులు సి.హెచ్.మస్తానయ్య కలసి ఘన సన్మానం చేసి ప్రశంసించారు.వెనువెంటనే డాక్టర్ రామాచారి కొమందూరి మరియు వారి బృందంచే అన్నయ్య సంకీర్తన గానం అత్యంత శ్రావ్యంగా జరిగింది.డాక్టర్ రామాచారి కొమందూరి కచేరీలో అనేక అన్నమయ్య సంకీర్తనలను అద్భుతంగా గానం చేసి కళాభిమానులను అలరించారు.వీరికి వయోలిన్‌పై పాలపర్తి నాగేశ్వరరావు,సర్వశ్రీ దావులూరి వీరభద్రరావు,విజయవాడ, మృదంగంపై బి.సురేష్‌బాబు,తబల పై పి.బాలాజీ,గుంటూరు వారు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.సంస్థ ఉపాధ్యక్షులు,డాక్టర్ రాజరాజేశ్వరీ,పాటిబండ్ల లలిత,మాధవపెద్ది మీనాక్షి,కార్యదర్శి ఏ.వి.మంగాదేవి,కోశాధికారి మాధవపెద్ది విజయలక్ష్మీ,తదితరులు అతిథులను,కళాకారులను ఘనంగా సత్కరించారు.



MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/2001 09:05 Page 1



# పల్నాడు జిల్లా వార్త



## కేంద్రీయ విద్యాలయ పరిసరాల్లో స్వచ్ఛ భారత్



**మాచర్ల, మే 3 ప్రభాతవార్త:** స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయ పరిసరాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేస్తున్నట్లు సేవాసమితి నిర్వాహకులు గోవిందరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలోని కేంద్రీయ విద్యాలయ ఆవరణలో కంపచెట్లు తొలగించి శుభ్రం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో, పరిశుభ్రతలోనే పరమాత్ముడు అన్న మహాత్మాగాంధీ స్ఫూర్తితో, ప్రధాని నరేంద్రవమోదీ స్ఫూర్తితో, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో స్వచ్ఛందంగా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో కండ్లకుంట అంగన్‌వాడీ టీచర్ సెన్నుపల్లి రుక్మిణి, యరబోతుల నాగశంకర్‌రెడ్డి, నారాయణమ్మ, సుందరమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి గిరిజన పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు




**కారంపూడి, మే 3 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో (బాలికలు) 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి.సరస్వతి తెలిపారు. మూడో తరగతిలో 40 సీట్లు, నాలుగో తరగతిలో 40 సీట్లు, అయిదో తరగతిలో 40 సీట్లు, ఆరో తరగతిలో 21 సీట్లు, ఏడో తరగతిలో 23 సీట్లు, 8వ తరగతిలో 4 సీట్లు, 9వ తరగతిలో 10 సీట్లు ఖాళీలు ఉన్నాయని, నాలుగో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు బ్యాక్‌లాగ్ కింద ఎస్టీ విద్యార్థినులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మే 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## నీలకంఠేశ్వరుని దర్శించుకున్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల



**ముప్పాళ్ల మే 3 ప్రభాత వార్త:** ముప్పాళ్ళ మండలం చాగంటి వారి పాలెం గ్రామంలో వేంచేసి ఉన్న లింగేశ్వర స్వామి వారి తిరుణాల మహోత్సవంలో పాల్గొని స్వామివారికీ పూజా కార్యక్రమాలు నిర్వహించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.అనంతరం నీలంపాటి శ్రీలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని పుల్లమ్మ తల్లి ఆశీర్వచనం తీసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొడపాడు మాజీ సర్పంచ్ కుమారునికి నివాళులర్పించిన ఆర్తి మల్ల రమేష్



**పెదకూరపాడు,మే3,ప్రభాతవార్త :** పొడపాడు గ్రామం మాజీ సర్పంచ్ కటారి శ్రీనివాసరావు కుమారుడు అశోక్ గత వారంలో ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయంగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదివారం వారి నివాసంలో అశోక్ భౌతిక ఖాయానికి జిల్లా టిడిపి నాయకులు ఆర్తి మల్ల రమేష్ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో 14 సంఘట డీ సీ చైర్మన్ అప్పారావు స్థానిక నేతలు పాల్గొన్నారు

## ప్రపంచ తెలుగు మహాసభలకి సమన్వయకర్తగా గుండాల రాకేష్ నియామకం

**నరసరావుపేట టౌన్, మే 3, ప్రభాతవార్త :** అంతర్జాతీయ సాహిత్య సేవా సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు పల్నాడు జిల్లాకు చెందిన సాహితీ వేత్త గుండాల రాకేష్ జాతీయ సమన్వయకర్తగా నియమించారు. తెలుగు భాషా పరిరక్షణ, సాహిత్య అభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో కృషిని గుర్తిస్తూ ఈ బాధ్యతలు అప్పగించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాకేష్ మాట్లాడుతూ ఈ మహాసభలు 2026 జూన్ 6 మరియు 7 తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేశ విదేశాల నుంచి ప్రముఖ కవులు, రచయితలు, సాహితీవేత్తలు, తెలుగు అభిమానులు పాల్గొంటారన్నారు.ఈ బాధ్యత నాకు గౌరవంగా భావిస్తున్నానని, ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ , జాతీయ అధ్యక్షులు ఈశ్వరి భూషణం, జాతీయ ప్రణాళిక అధికారి పార్థసారధి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.ఈ నియామకంపై పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు రాకేష్ కు అభినందనలు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో 67మందికీ కంటి పరీక్షలు

**రొంపిచర్ల, మే 3 ప్రభాతవార్త :** స్థానిక బిసి కాలనీలోని టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరమునకు విశేష స్పందన లభించింది. స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ డెక్కత అప్పారావు రెడ్డి సాలూరి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో, గ్రామానికి చెందిన పడాల కృష్ణారెడ్డి, బసవమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఈ వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరమును ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ డి.రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. శిబిరంలో శంకర కంటి వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన 67మందికీ కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వారికి వివరించారు. వారిలో 19మందిని కంటి ఆపరేషన్ కేసులు గా గుర్తించి చికిత్స నిమిత్తం శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పడాల సాంబశివారెడ్డి, గెల్లి కోటిరెడ్డి, గెల్లి మల్లికార్జునరెడ్డి, గెల్లి కొండలరెడ్డి, గెల్లి పిచ్చిరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్రమైన జాతీయ యువజన విధానాన్ని ప్రవేశపెట్టాలి

### ఏఐవైఎఫ్ డిమాండ్

**నరసరావుపేట టౌన్, మే 3,ప్రభాతవార్త :** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయం వద్ద మాజీ ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కాసా రాంబాబు పతాకావిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ దేశానికి ఉద్యమిస్తుందని వారన్నారు. మోడీ ప్రభుత్వం ఎన్నికలలో సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని అన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ (బిఎన్ఈజిఏ) ద్వారా దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని కేంద్ర




స్వాతంత్ర ఉద్యమం అందించిన స్ఫూర్తిని ముందు తీసుకెళ్తూ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువతను ఐక్యం చేయాలనే లక్ష్యంతో ఏఐవైఎఫ్ పనిచేస్తుందన్నారు. ఏఐవైఎఫ్ స్థాపించిన రోజు నుండి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా యువజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు, దేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు ఇవ్వాలని, విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రజా ఆరోగ్య రంగంలో మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని, నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ దశల వారి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మేకపోతల నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, బుల్లెట్ సూర్య, చందు, కార్తీక్, చిన్న శీను, ప్రజానాట్యమండలి కార్యదర్శి చిన్న జాన్ సైదా, ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, నాగేశ్వరావు పాల్గొన్నారు.

## 10న సామూహిక ఉచిత పేద ముస్లిం పిల్లల ఖత్నా

**నరసరావుపేట టౌన్, మే 4 ప్రభాతవార్త :** నరసరావుపేట, మే 3 ప్రభాతవార్త :: నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో సామూహిక ఉచిత పేద ముస్లిం పిల్లల ఖత్నా (ఒడుగుల) కార్యక్రమానికి సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో ఈనెల 10 వ తేదీన జరుగుతుందని తెలిపారు. పేద ముస్లిం కుటుంబాలలోని చిన్నారులకు ఇది ఎంతో ఉపయోగమని



తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ముస్లిం మత పెద్దలను అభినందించారు. కార్యక్రమంలో నరసరావుపేట ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ముస్లిం పెద్దలు షేక్. మీరావలి, మాజీ వైస్ చైర్మన్ షేక్. గఫార్, మాజీ కౌన్సిలర్ షేక్. అయుబ్, హాజీ కరీముల్లా, షేక్. రెహమాన్, హైనా మీరావలి, షేక్. బడే బాబు, షేక్. రఫీ, ఎస్ఎన్ఎస్ బుజ్జి, షేక్. అల్లాబక్షు, షేక్. యూనిస్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవి,డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి తదితరులు గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామీణ యోగ శిక్షణ శిబిరం ముగింపు

**నరసరావుపేట, మే 3 ప్రభాతవార్త :** స్థానిక రావిపాడు రోడ్ లో గ్రామీణ యోగా శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు, ప్రధాన యోగాచార్యులు వేంకటేశ్వర యోగి గురూజీ మాట్లాడుతూ యోగం చేయడం వలన శ్రద్ధ భక్తి ఆచరణలతో త్రికరణ శుద్ధి లభిస్తుందన్నారు. మనసా,వాచా, కర్మణా మంచి అలవాట్లు యోగ సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మనసు ప్రశాంతంగా ఉంచుకుంటూ ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలుగుతారన్నారు. 28 రోజులు పూర్తి హాజరు అయిన వారికి శ్లోకాలు రాసి అప్పజెప్పిన వారికి బహుమతులు అందజేశారు. ఈ శాఖ నిర్వాహక బోధక యోగాచార్యులు జల్లి శ్రీనివాసరావు నందన యోగి గురూజీ ప్రతిభా పురస్కార అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థలదాత నల్లూరి సూరిబాబు , యోగా చార్యులు కాపు గంటి శివప్రసాద్, చేగు వెంకటేశ్వరరావు ,కొత్తపల్లి రామాంజిరెడ్డి ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. సహాయ గురువులు బండి కొండారెడ్డి, కంచేటి వెంకట్రావు, రేణుకా చౌదరి యోగా సభ్యులు పాల్గొన్నారు.

## గణపవరంలో ఎమ్మెల్సీమర్రి రాజశేఖర్ పర్యటన



**నాదెండ్ల, మే 3, ప్రభాతవార్త:** నాదెండ్ల మండలం గణపవరంకు చెందిన పోతురాజు క్యాటరింగ్ యజమాని బడే పోతురాజు తండ్రి రామారావు గత నెల 23న మృతిచెందారు. ఆదివారం పెద్దఖర్మ కార్యక్రమం ఆయన స్వగృహం నందు జరిగింది. శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , పోతురాజు రమేష్ అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. సోమేపల్లి వెంకట సుబ్బయ్య ,సోమేపల్లి వాసు కల్లూరి బుజ్జి , సైదావలి ,శ్రీనివాసరావు తదితరులున్నారు.

## మురికిపూడి గ్రామ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



చిలకలూరిపేట,మే 3, ప్రభాతవార్త: మురికిపూడి గ్రామ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు చిలకలూరిపేట రూరల్ పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం సుమారు 6:00 గంటల సమయంలో మురికిపూడి నుండి రాజుపాలెం వైపు వెళ్లే డొంక రోడ్డు పక్కన ఉన్న మొక్కజొన్న పొలంలో ఈ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు.మురికిపూడి గ్రామ వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## నాదెండ్ల భాస్కరరావుకు ఎమ్మెల్సీ ఘననివాళి

### కుటుంబ సభ్యులకు పరామర్శ



**చిలకలూరిపేట,మే 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు గత నెల 22న కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆదివారం హైదరాబాద్‌లోని జూబ్లీ కన్వెన్షన్‌లో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరయ్యారు. నాదెండ్ల భాస్కరరావు తనయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## చిలకలూరిపేట పోలీసులకు అరుదైన గౌరవం

### - ముఖ్యమంత్రితో డిన్నర్ విత్ రియల్ విన్నర్స్‌కు ఎంపిక

చిలకలూరిపేట,మే 3, ప్రభాతవార్త: వ్యాపార రంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి, 2025 సంవత్సరానికి గాను బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును దక్కించుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా, క్షేత్రస్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన అధికారులను గౌరవిస్తూ అమరావతిలోని సీఆర్‌డీఏ భవనంలో ప్రత్యేక సమావేశం మరియు విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

**నియోజకవర్గం నుండి ఇద్దరు అధికారుల ఎంపిక**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల నుంచి ఎంపిక చేసిన 50 మంది ప్రతిభావంతులైన అధికారులను ఈ సమావేశానికి ముఖ్యమంత్రి కార్యాలయం ఆహ్వానించింది. అందులో భాగంగా పల్నాడు, గుంటూరు మరియు ఎన్టీఆర్ జిల్లాల నుంచి 10 మంది స్టేషన్ హౌస్ ఆఫీసర్లను ఎంపిక చేయగా, అందులో చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన ఇద్దరు సబ్ ఇన్ స్పెక్టర్లు చోటు దక్కించుకోవడం విశేషం. జి. అనిల్ కుమార్: సబ్ ఇన్‌స్పెక్టర్, చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్. టి. శివరామకృష్ణ:సబ్ ఇన్‌స్పెక్టర్, ఎడ్లపాడు పోలీస్ స్టేషన్.





డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్ ప్రజా సేవలో అంకితభావంతో పనిచేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో విశిష్ట ప్రతిభ కనబరిచిన వారిని దీ గౌరవించడం ద్వారా క్షేత్రస్థాయి అధికారుల్లో నూతనోత్తేజాన్ని నింపడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. తన అవార్డు స్ఫూర్తితో వ్యవస్థలో మార్పు తెస్తున్న అసలైన విజేతలతో సమయాన్ని గడపడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన ఈ ఇద్దరు పోలీసు అధికారుల పట్ల చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ నియోజకవర్గ అధికారులు ముఖ్యమంత్రికి అతిథులుగా వెళ్లడం గర్వకారణమని, భవిష్యత్తులో వారు ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## మంత్రి లోకేష్ కృషితోనే ప్రభుత్వ పాఠశాలలో అద్భుతమైన ఫలితాలు : తెదేపా నాయకులు



**నకరికల్లు,మే 3 ప్రభాతవార్త :** ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుతమైన మార్కులను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించటం సంతోషమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు.పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఏటికేడు గణనీయమైన పురోగతి సాధించడం రాష్ట్ర విద్యావ్యవస్థ పనితీరుకు ప్రత్యక్ష నిదర్శనం అని పేర్కొన్నారు. మంత్రి లోకేష్ 100 రోజుల ప్రణాళికతో ఈ అద్భుతమైన ఫలితాలు వచ్చాయన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్ అందించాలన్నదే విద్యాశాఖ మంత్రి లోకేశ్ జీవితాశయం అన్నారు.తాజాగా విడుదలైన పదోతరగతి ఫలితాలు.. విద్యార్థుల జీవితాలు మెరుగుపరచాలన్న మంత్రి లోకేశ్ మహోన్నత లక్ష్యసాధనలో తొలి విజయాన్ని అందించడం జరిగిందన్నారు.సర్కారీ బడులు, అక్కడి మౌలిక వసతులు, విద్యా బోధనపై ప్రజల్లోని అపోహలను తొలగించడంలో లోకేశ్ విజయం సాధించారని పేర్కొన్నారు.తన ఆలోచనలతో కేవలం 100 రోజుల్లోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపరిచారు. కార్పొరేట్ పాఠశాలల్ని తలదన్నేలా తీర్చిదిద్దారు. లీప్ విధానంతో బోధానాంశాలతో పాటు.. బోధనేతర అంశాల్లోనూ అనూహ్య ఫలితాలు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. ప్రభుత్వ పాఠశాలల్ని పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ నిర్మాణ సముదాయాలుగా మార్చడంలో సఫలీకృతులయ్యారు. దినపత్రికల్లో తమ బిడ్డల ఫోటోలు చూసుకొని వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయన్నారు. యువ నాయకుడు లోకేష్ చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ తమ సహకారాన్ని అందించాలని ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య పిలుపునిచ్చారు.

## విశేషాలంకరణలో భాగంగా గంధోత్సవం

### - వేదంతం రమణచార్యులు ఆధ్వర్యంలో శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి దేవస్థానం వార్షికోత్సవం



**సత్తెనపల్లి, మే 3, ప్రభాతవార్త:** స్థానిక పట్టణంలో నాగన్నకుంటలో వేంచేసి ఉన్న శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి దేవస్థానం 12వ వార్షికోత్సవ వేడుకలు మూడోవ రోజు అంగరంగ వైభవంగా స్వామివారికి గంధ సింధూరంతో (గంధోత్సవము) అలంకరణ గావించి అనంతరం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నోరి నారాయణమూర్తి వారిచే సుందరాకాండ పారాయణ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొన్నట్లు ఆలయ అర్చకులు వేదాంతం రమణాచార్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందించినట్లు తెలిపారు.

## రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్‌కు ఘన సత్కారం



**సత్తెనపల్లి, మే 3, ప్రభాతవార్త:** ఎపి అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టర్ కార్యాలయంలో స్టేట్ మార్కెటింగ్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావును బ్యాంకు ఆఫ్ బరోడా హెడ్ క్యాషియర్ మరియు ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు చిలక జాన్సన్ ఆధ్వర్యంలో పూలమాలలు,మెమోంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకె విశ్వనాధం మాదిగ ,ఎంఎస్‌పి జాతీయ నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ ,ఎంఇఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు సెట్టిపోగు లక్ష్మణ్‌కుమార్ మాదిగ పాల్గొన్నారు.

## సత్తెనపల్లి ప్రింట్ మీడియా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు





సత్తెనపల్లి, మే 3, ప్రభాతవార: పట్టణ ప్రింట్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులుగా అంకాళ్ల నాగరాజు (ప్రజాశక్తి) ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కంబాల సురేష్ (ఆంధ్రప్రభ)లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో ప్రింట్ మీడియా అసోసియేషన్ సత్తెనపల్లి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఉపాధ్యక్షులుగా గన్నవరం ఏలియ(సూర్య), ట్రెజరర్‌గా వేపూరి శ్రీనివాసరావు (ఆంధ్రజ్యోతి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా పొత్తూరి శ్రీనివాసరావు (ఆంధ్రప్రభ) గనుపల్లి రాజబాబు (ఆంధ్రజ్యోతి)లను ఎన్నుకొన్నారు. ఈసీ నెంబర్లుగా 1. మునగా వెంకటేశ్వరరావు (ప్రజాశక్తి). తిరుమల శెట్టి నాగేశ్వరరావు (ఆంధ్రప్రభ). మరో 5 గురు అసోసియేషన్ సభ్యులుగా నియమితులయ్యారు. కాగా ఎన్నికల పరిశీలకులుగా చింతాడ రమేష్ (విశాలాంధ్ర) వ్యవహరించారు.

## పిఎం సూర్యఘర్ పథకాన్ని ఉపయోగించుకోవాలి

**సత్తెనపల్లి, మే 3, ప్రభాతవార్త:** అర్హులైన లబ్దిదారులందరూ పిఎం సూర్యఘర్ పతకాన్ని ఉపయోగించుకోవాలనిపల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిది పూజల వెంకట కోటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు రెండు కిలోవాట్ల వరకు ఉచితంగా సోలార్ కనెక్షన్లు ఇవ్వబడతాయని తెలిపారు. పిఎం కుసుమ్ ద్వారా పగటిపూట నిరంతరాయంగా 9 గంటల విద్యుత్ వ్యవసాయానికి అందించవచ్చన్నారు. ఇలాంటి బృహత్తర పథకాన్ని ఎస్సీ,ఎస్టీలు అందిపుచ్చుకోవాలని, తద్వారా విద్యుత్ ఉత్పత్తి, వినియోగం నాణ్యవంతంగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయంపై పెట్టుబడి భారం తగ్గి 9 గంటల నిరంతర పగటి విద్యుత్ పిఎం కుసుమ్ ద్వారా పొందవచ్చన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఎస్సీలు, ఎస్టీలు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

**సత్తెనపల్లి, మే 3, ప్రభాతవార్త:** నిజాన్ని నిర్భయంగా చెప్పే స్వేచ్ఛ ఉన్నపుడే సమాజం సజావుగా ముందుకు సాగుతుందని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో అన్యాయాన్ని, అవినీతి, అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత పత్రికా వ్యవస్థకు, మీడియాకు ఉందన్నారు. ఆ బాధ్యతను నిబద్ధతగా నిర్వహించటంలో పాత్రికేయుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఈసందర్భంగా పాత్రికేయులకు నియోజకవర్గ టిడిపి తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు.

